కె.శ్రీనివాస్

తెలంగాణ వ్యాసాలు



# కొత్త వంతెన

# కొత్త వంతెన

తెలంగాణ వ్యాసాలు

(2000-2002)

కె.శ్రీనివాస్

అనేక పబ్లికేషన్స్

హైదరాబాద్

2013

# KOTTA VANTENA

*A collection of articles appeared in Prajatantra during 2000-2002*

**K. SRINIVAS**

Aneka Publications: 04

ISBN : 978-81-909644-1-8

# కొత్త వంతెన

*ప్రజాతంత్ర వారపత్రికలో ఇదే శీర్షికతో 2000-2002 మధ్య వెలువడిన కొన్ని వ్యాసాల సంకలనం*

కె.శ్రీనివాస్

మొదటి ప్రచురణ: నవంబర్ 2013

అనేక పబ్లికేషన్స్: 04

రూ. 120

ముఖచిత్రం: లక్ష్మణ్ ఏలె
డిజైనింగ్ : అక్బర్
ముద్రణ : సాయి లిఖిత ప్రింటర్స్, ఖైరతాబాద్

ప్రతులకు : అన్ని ముఖ్యమైన పుస్తకాల షాపులు
ఇ-బుక్ : kinige.com

Aneka Publications
Flat No 8/2 Park Ridge
Artillary Centre, IB lines post
Hyderabad 500031

# కొత్త వంతెన మీద....


v  ఇది తెలంగాణ కాలం – అనేక పబ్లికేషన్స్

vi  కొత్త దృక్పథం – కోదండరాం

x  తొలి అడుగుల తలపోత – కె. శ్రీనివాస్

1  ఉపనది, ఉపద్రవం

3  నర్సింహులు నిందలో కొంత నిజం కూడా ఉన్నది

7  బతుకమ్మ బతికితేనే తెలంగాణకు బతుకు

11  ఆకలినీ ఆత్మహత్యలనూ హత్యలనూ చూస్తావా ఉల్ఫెన్సన్?

14  పాకాల అడవీ, చిట్టచివరి ఆడ ఏనుగూ

17  తెలంగాణవాదం అంటూ ఒకటి ఉన్నదా?

22  విరామం లేని ఒక సుదీర్ఘ మరణం

25  నిశ్శబ్ద మారణ హోమం

28  కాకతీయులూ వద్దు, ఖాసిం రజ్వీలూ వద్దు

32  ఆధునికతకు అర్థం కాని అస్తిత్వం – తెలంగాణ

36  చంద్రజాలపు ఎండమావి 'ఇచ్ఛంపల్లి'

40  మనకేమో దొరవార్లు, వారికేమో గులాములు

44  ప్రజాప్రతినిధులమీద నిఘా వేయాలి

47  చత్తీస్‌గఢే కాదు, తెలంగాణ పక్షాన కూడా 'వార్' మాట్లాడాలి

51  తెలంగాణ భాగం కాని 'పొట్టి' ఆదర్శం

54  నర్సయ్యకూ, నర్సింహయ్యకూ దండాలు

57  ఈ ఆత్మహత్యలకు హంతకులున్నారు

60  భారతప్రధాని కాగలిగినా భూమిపుత్రుడు కాలేకపోయిన పీవీ

63  కొత్త పార్టీకి స్వాగతం, కొన్ని షరతులతో..

68  సమరోత్సాహపు వేళ, సైంధవులు కాకండి

తెలంగాణ సంభాషణ కొనసాగాలి 72

సిద్ధాంత తెలంగాణ కోసమే జన సింహగర్జన 76

పరాయిపాటే కమ్మగా ఉన్నదా దేవేందర్‌గారూ? 80

అగ్గి నిండిన అక్షరాలు మీరు, సమస్త సంక్షోభాలకు సాక్షులు మీరు.... 84

ఉద్యమ సంస్థలు, హత్యలు, ఆత్మహత్యలు 88

ఊపు మాత్రమే చాలదు, ఉద్యమం కావాలి 92

హారతులిస్తున్న ఆడవాళ్లు ఓట్లు కూడా ఇస్తారా? 96

తెలంగాణకే ఓటు.. ముంచుకొస్తున్న ముప్పును మొగ్గలోనే తుంచుదాం 99

ఈ నిప్పును కాపాడుకోవడమే నిజమైన పరీక్ష 103

నారాయణరెడ్డి గారూ, ఇంకా పాత పాటనే పాడతారా? 107

కల్వకోల్ దారుణమైనా కళ్లు తెరిపించదా? 111

సాహసించిన నరేంద్రకు స్వాగతం 115

కనకన్నలను, రాఘవన్నలను దక్కించుకోలేమా? 120

‘అభివృద్ధి విషకౌగిలి’కి పరవశించిన నగరం 124

‘తెలంగాణ’ను కలుపుకొని త్రైపాక్షిక చర్చలు జరపాలి 128

మార్క్సిస్టులు తగలేసిన తెప్ప తెలంగాణ 133

‘అమ్మ చెట్టు’ వంటి తెలంగాణ మీద అభాండాలా? 139

విహెచ్ గారూ, మీరూ అంతేనా? 143

అర్థంలేని ఆరోపణలతో ఆగమైతున్న తెలంగాణ 148

‘మహానాడు’కు తెలంగాణ సెగ తగలాలె 152

ఏడాదయింది, అక్కడే ఉన్నది గొంగడి 156

అచ్చుతప్పులూ అబద్ధాలు కలిసి మహానాడు తీర్మానాలు 159

ఉట్టుట్టి ఐక్యత చాలదు, ఉద్యమ ఐక్యత కావాలి 163

గతం వర్తమానాల మధ్య నిరంతర సంభాషణ 167

# ఉపనది, ఉపద్రవం

నీటికి కూడా జీవితం ఉంటుంది. ప్రాణం ఉంటుంది. దానికి జ్ఞాపకాలుంటాయి. కొన్ని కొన్ని సార్లు పగాప్రతీకారాలు కూడా ఉంటాయి. గంగమ్మకూ, కట్టమైసమ్మలకు, బతుకమ్మ లకూ కూడా కోపాలొస్తాయి. ప్రళయాలు సృష్టిస్తాయి. భాగీరథిని పుక్కిట పట్టి బంధించా లనుకుంటే అది జాహ్నవిగా నవరంధ్రాలను చీల్చుకుని బయటకు వస్తుంది.

అనంతగిరి కొండల్లో ఒక చిన్న ఊటబుడగగా మొదలయి, రంగారెడ్డి, హైదరాబాద్, నల్లగొండ జిల్లాల మీదుగా గుంటూరు సరిహద్దుల్లో ఉన్న వాడపల్లి దగ్గర కృష్ణలో కలిసే మూసీని ఉపనది మాత్రమే అనుకుంటే ప్రమాదం. దాన్ని తృణీకరించి, మురికిగుంటగా, మురుగుకాల్వగా మార్చాలనుకుంటే, చదునుచేసి నందనవనాలు నిర్మించాలనుకుంటే మరీ ప్రమాదం.

పడమరకొకటీ, తూర్పుకొకటీ ప్రవహించే నర్మదా తుంగభద్రల నడుమ చరిత్ర సృష్టించిన ఒక అస్తిత్వం దక్కన్. గోదావరి, కృష్ణనదులు రెండూ ప్రవహించే పీఠభూమిలో ఉపనది మూసీ ఒడ్డున ఉన్న గోలకొండ మాత్రమే మహాసామ్రాజ్యంగా వెలసింది. రాజధాని అయింది. మూసీ అందించిన జలకవచమే రాజ్యాన్ని దక్షిణాది దండయాత్రల నుంచి కాపాడింది. సైబర్ యుగంలో విస్మృతికి గురయిన చారిత్రక పాత నగరంలోకి వెడితే కుతుబ్‌షాలు కట్టించిన వంతెనలు, ఔరంగజేబు విడిది చేసిన యుద్ధమైదానాలు, బ్రిటిష్ రెసిడెంట్లు, ఫ్రెంచి మూసారాంలు, బుస్సీలు విడిదిచేసిన ప్రాసాదాలు అన్నీ మూసీ తీరంలోనే కని పిస్తాయి. ఇంకాస్త శోధించి వెదికితే-గాంధీ, నెహ్రూ చితాభస్మాలను కలిపిన మూసా, ఈసా నదీసంగమాన్ని కనిపెట్టవచ్చును. మనం కనిపెట్టలేకపోతే అవన్నీ ఏ వాయుగుండం సాయం తోనో, రుతుపవనాల ఆయుధంతోనో, ఏ రోజో ఒక రోజు తమను తాము ప్రదర్శించు కుంటాయి.

మూసీ అంటే నీళ్లు మాత్రమే కాదు, మూసీ అంటే దక్కన్, మూసీ అంటే తెలంగాణ.

తోటలతో, చెరువులతో పచ్చగా ఉండిన నగరంలో సిమెంటు ఎడారులను నాటండి, స్థానికులను నాలాల పక్కన, కుంటల పక్కన ఆక్రమణదారులుగా మార్చండి, వాళ్లకు మంచినీళ్లు కూడా లేకుండా చేసి, కాలనీలకు ఎన్‌క్లేవ్‌లకు, రెసిడెన్సీలకు మంజీరాను, చాలకపోతే సాగర్ నుంచి కృష్ణను కూడా తెచ్చి జలకాలాడించండి, కుతుబ్‌షాహీల ఆనవాళ్ల

---

*ప్రజాతంత్ర, 3 సెప్టెంబరు 2000*

దగ్గర నుంచి, భూదాన ఉద్యమం ఆనవాళ్లు కూడా లేకుండా ఎస్టేట్లు నిర్మించండి. ఎంతకాలం చేస్తారో చేయండి. కాలగర్భంలో కలిసిపోయిందనుకున్న మూసీ, కాళ్లకింది నుంచి మొలుస్తుంది. తెల్లవారి లేచేసరికి, నాశనం చేసినవన్నీ కళ్లముందు ప్రత్యక్షమై పోతాయి. నక్క వాగో, దుర్గం చెరువో మళ్లీ మొలిచి, నగర్‌లు, కాలనీలు అన్నీ పేర్లు మార్చుకోవలసి వస్తుంది.

ప్రవాహాన్ని పాయగా మార్చాలనుకోవడం స్వార్థంతో కూడిన మూర్ఖత్వం - భాషను మాండలికంగా మార్చాలనుకోవడంలాగే. లారీల కొద్దీ మట్టిని కుమ్మరించి చెరువులను రద్దుచేయాలనుకోవడం దురాశతో కూడిన దుర్మార్గం, వేలు లక్షల వలసలతో నేలను పరాయిచేయడంలాగే. మూసీని ఎండగొట్టి, కృష్ణను రప్పించుకోవాలనుకోవడం ఆధునిక చరిత్రకు మాత్రమే సాధ్యమయిన అపహాస్యపు విషాదం.

కాల్వలు పొంగి ఇళ్లు నేలమట్టమయిన పనిమనుషుల బస్తీలలో దరిద్రానికి తోడు ఈ వరద ఒక అదనపు ఉపద్రవం. కానీ, తొలివలసల తొలి కాలనీల కొత్తనగరంలో సెల్లార్లు మునిగిన అపార్టుమెంటుల్లో మాత్రం తలుపులు తోసుకుని వచ్చిన నీరు గుండెల్లోకి ప్రాణ భయాన్ని గుప్పించింది. వలసవచ్చిన సోదరులు ఎప్పటికీ ఈ నీటితో స్నేహం చేయలేరు. మూసీ మూగరోదన వినలేనివారికి దాని ప్రళయగర్జన మాత్రమే అర్థమవుతుంది.

వలపుపట్నం అనుకుని వలసవచ్చాను, కానీ ఇక్కడ ఇంత ద్వేషం ఉందేమిటి అని హైదరాబాద్ ప్రేమికుడు నరేంద్రలూథర్ మతకలహాల సందర్భంగా ఒక కవితలో బాధపడతాడు. 'నందనవనం లాంటి ఈ నగరపు వసంతం కలుషితం కాలేదు కదా నాలాంటి వాడి పాదం పడి' అని ఆవేదన పడతాడు. హైదరాబాద్‌ను ప్రేమించిన వారెప్పుడూ దాన్ని ధ్వంసం చేయలేరు. దీన్ని కొల్లగొడదామని వచ్చినవారే ఆ పని చేశారు. విజయనగర సామ్రాజ్యాన్ని ఓడించిన సుల్తానులు ఆరునెలల పాటు రాజధానిని కొల్లగొట్టారట. అయినా శిథిలాలయినా మిగిలాయి. యాభై ఏళ్లుగా సాగుతున్న దోపిడీలో శిథిలనగరం కూడా మిగలకుండా నేలమట్టం అవుతున్నది. ఇందుకు కూడా మూసీ ఎప్పుడో ఒకప్పుడు వందేళ్ల కిందటి మహాప్రళయం లాగా విరుచుకుపడుతుంది.

మూసీకి ఆవలివొడ్డున, పాతనగరంలో యువకులు పిల్లలు వరద మూసీలో జలకాలాడారట, కేరింతలతో ఈతలు కొట్టారట. బహుశా వారు ఆ ఉధృత ప్రవాహంలో హైదరాబాద్ నగర జీవనంలోని ఒకనాటి సజీవతను కనుగొని ఉంటారు.

●

# నర్సింహులు నిందలో కొంత నిజం కూడా ఉన్నది

మోత్కుపల్లి నర్సింహులు మాటల్లో నిజాయితీ లేకపోవచ్చును కానీ, అతను తెలంగాణ వాదుల మీద విసిరిన అస్త్రం ఎంతో పదునైనది.

నర్సింహులు నాటకీయ ఆవేశం గురించి, తన దళిత అస్తిత్వాన్ని దుర్వినియోగ పరచుకున్న తీరు గురించి ఎక్కువగా పట్టించుకోవడం అనవసరం. ఈ ఉదంతంలో అతను కేవలం ఒక పాచిక మాత్రమే. ప్రజాసమస్యల కంటె ప్రొసీజర్స్‌మీదనే పట్టింపు ఎక్కువున్నట్టు కనిపించే ఎనమల రామకృష్ణుడు బాహాటంగా ప్రోత్సహిస్తుండగా, సభలో ఎంతో సాధువుగా కనిపించే కడియం శ్రీహరి సవాళ్లు విసురుతుండగా, ఎప్పుడూ ఒక బ్రాహ్మణ నటుడిచేత వీపుకింద భాగంలో తన్నించుకుంటూ తన వొంటి రంగును తానే అపహాస్యం చేసుకుంటూ సినిమా వేషాలు వేసే బాబూమోహన్ కూడా పోడియంలోకి దూకుతుండగా- సభలో చాలా రభసే జరిగింది. ఇదంతా ఒక అసోసియేట్ సభ్యుడు తనంతట తాను రూపకల్పన చేయ గలిగిన సన్నివేశం కాదు. ఆ సన్నివేశానికి నర్సింహులును మాత్రమే నిందిస్తే అన్యాయం అవుతుంది. దర్శకుడిని, స్క్రీన్‌ప్లే రచయితనీ విస్మరించి కేవలం పాత్రధారిని తప్పుపట్టడం ధర్మం కాదు.

దళిత శాసనసభ్యుడికీ, అతడు ప్రాతినిధ్యం వహిస్తున్నానని చెబుతున్న రెండుకోట్ల మంది దళితులకీ అవమానం జరిగిందో లేదో కానీ, ఆ రోజు మాత్రం తెలంగాణ మీద పాలకపక్షం బహిరంగంగా అత్యాచారమే జరిపింది. తెలంగాణ మీద జరగవలసిన చర్చను వెనుకబడిన ప్రాంతాల మీద చర్చగా మార్చడంతో ప్రారంభమైన అత్యాచారం రెండు పద్ధతులను ఆశ్రయించింది. ఒకటి- గణాంకాల మాయాజాలం విసిరి, సమస్యకు పొంతనలేని సమాధానం ఇవ్వడం; రెండు- ప్రాంతీయ అసమానతల సమస్య మీదికి సామాజిక అసమానతలను పోటీగా నిలపడం. తెలంగాణ నిప్పు క్రమంగా రాజుకుంటున్న నేపథ్యంలో చర్చ జరుగుతోంది కాబట్టి, ఏదో ఒక పెద్ద అభివృద్ధి పథకాల ప్యాకేజీనో, పెద్ద విధాన నిర్ణయమో వరంగా ప్రకటిస్తారని ఊహాగానాలు వెలువడ్డాయి. అటువంటిదేమీ లేకపోగా, తెలంగాణ సమస్యను సభలోకి తీసుకువస్తున్న ప్రతిపక్షంమీద ప్రభుత్వం సామాజిక - రాజకీయ దాడి చేసింది. ఈ దాడి కేవలం ఆ నాడు సభలోని పరిస్థితిని ఎదుర్కొనేందుకు అనుసరించిన తాత్కాలిక వ్యూహం కాదు, తెలంగాణ సమస్యతో ఈ ప్రభుత్వం వ్యవహరించబోయే తీరుకు అది నమూనా మాత్రమే.

*ప్రజాతంత్ర, 30 సెప్టెంబరు 2000*

తెలంగాణ వాదులు నర్సింహులు మాటలను సీరియస్‌గా పట్టించుకోవలసిన అవసరం ఇక్కడే ఉన్నది. నర్సింహులు కాంగ్రెస్ పార్టీ మీద చేసిన దూషణల కంటే, ప్రదర్శించిన ఆవేశం కంటె తెలంగాణకు చెందిన సాంప్రదాయ భూస్వామ్య కులాల మీద చేసిన విమర్శలు ఎక్కువ ముఖ్యమైనవి. "తెలంగాణనే వస్తే వెట్టి చాకిరీ చేయవలసి వస్తది అధ్యక్షా" అని గోవర్ధనరెడ్డి వైపు చూపిస్తూ నర్సింహులు అన్నమాటలు కేవలం నిందారోపణలుగా కొట్టిపారేయలేనివి. నర్సింహులు గోవర్ధనరెడ్డి మీదే వేలెత్తినా, అతని మాటలు చంద్రశేఖర రావును కూడా ఉద్దేశించినవి. అటువంటి అనుమానాలకు ప్రాతిపదిక తెలంగాణ వాస్తవికతలో ఇంకా ఎంతో కొంత ఉన్నది. ఆనాడు సభలో నర్సింహులును గోవర్ధనరెడ్డి అవమానించారా లేదా అన్న ప్రశ్న చుట్టూ పరిభ్రమిస్తే- తెలంగాణ గ్రామాలలోని లక్షలాది మంది నర్సింహులను గోవర్ధనరెడ్లు అవమానిస్తున్నారా లేదా అన్న ప్రశ్నను దాటవేస్తున్న వారిమవుతాం. ఆ ప్రశ్నను దాటవేస్తే- నర్సింహులు వ్యక్తంచేస్తున్న భయాందోళనలను తెలంగాణ దళిత కులాలవారు కూడా పంచుకుంటూనే ఉంటారు. నిజానికి తెలంగాణ బిసి, ఎస్‌సిలలో నెలకొని ఉన్న అనుమానాలనే నర్సింహులు, తెలుగుదేశం సభ్యులు తమ రాజకీయ అవసరాలకోసం వాడుకుంటున్నారు. ఈ సమస్యకు పరిష్కారాన్ని తెలంగాణ వాదం తన శ్రేయస్సు కోసమే అన్వేషించవలసి ఉన్నది.

తెలంగాణ ఖర్మ ఏమిటంటే- దాని భూస్వామ్యమూ, భూస్వామ్య వ్యతిరేక పోరాటమూ రెండూ కూడా తెలంగాణ మీద దాడిచేయడానికే సాకులవుతున్నాయి. నక్సలైట్లు ఉన్నారు కాబట్టి అభివృద్ధి సాధ్యం కావడం లేదని ఆరోపిస్తారు. నక్సలైట్లు పోరాడిన, పోరాడుతున్న భూస్వామ్యం ఉన్నది కాబట్టి ప్రత్యేక రాష్ట్రం ప్రమాదం అని హెచ్చరిస్తారు. ఈ రెండు రకాల వాదాలూ తెలంగాణ ప్రాంతంలో పరాయి పాలనను సమర్థించడానికే ముందుకు వస్తున్నాయి. భూస్వామ్యమూ, మిలిటెంట్ ప్రజాపోరాటాలూ రెంటినీ కూడా ప్రభుత్వం బూచిగా చూపిస్తున్నది.

భూస్వామ్యం అయినా, భూస్వామ్య వ్యతిరేక పోరాటమయినా బూచీలు మాత్రమే కావు, వాస్తవాలు కూడా. బూచీలుగా వాడుకునే ధోరణిని రాజకీయంగా ప్రతిఘటిస్తూనే, వాస్తవికతను ఏ విధంగా పరిగణించాలో తెలంగాణ ఉద్యమం తేల్చుకోవాలి.

తెలంగాణ సమస్యకు నక్సలైట్ ఉద్యమాన్ని కారణంగా చూపించే ధోరణికి సమాధానం చెప్పడం పెద్ద కష్టం కాదు. అయితే, నక్సలైట్ల ఉనికినే ఒక సమస్యగా చేసి, ప్రత్యేక తెలంగాణ వస్తే నక్సలైట్ల రాజ్యం వస్తుంది అన్న ప్రచారాన్ని కూడా పాలకులు చేస్తున్నారు. మానవ హక్కులు, గ్రామీణ ప్రాంతాలలో శాంతియుత పరిస్థితులు వంటి విశాలమైన విషయాలలో తప్ప -నక్సలైట్ ఉద్యమం గురించి తెలంగాణ వాదం ఏదో ఒక వైఖరిని స్వీకరించి పాలకపక్షం సవాల్‌కు జవాబు చెప్పనక్కరలేదు. ఇటీవల మెదక్‌లో జరిగిన తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ ప్రారంభ సదస్సులో బిజెపి నాయకుడు జంగారెడ్డి చెప్పినట్లు- నక్సలైట్ సమస్య తెలంగాణ ఆంతరంగిక సమస్య. దాన్ని తెలంగాణ ప్రజలు తమలో తాము పరిష్కరించుకుంటారు. ప్రత్యేకరాష్ట్ర ఉద్యమానికి అది ఎటువంటి

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2315**

* * *

**Read other books of K. Srinivas @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=K.+Srinivas&id=271**